

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

బుధవారం 25 జూన్ 2025 6 పేజీలు




## ఎల్లారెడ్డి డివిజన్‌లో నూతన బస్ డిపో

# నిర్మాణం కొరకు ముఖ్యమంత్రితో చర్చిస్తాం..!

- రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- ఎల్లారెడ్డి నియోజక వర్గంను అభివృద్ధి పదంలో తీసుకెళ్తా..!
- ఎమ్మెల్యే మదన్‌మోహన్
- నూతన బస్టాండ్‌ను రవాణా శాఖ మంత్రి చేత ప్రారంభం

సూర్య ఎల్లారెడ్డి



2లో





## నిజామాబాద్‌లో ఉత్సాహంగా

# రైతు సంబరం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



జిల్లాలో ఉత్సాహభరిత వాతావరణంలో రైతు విజయోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. వానాకాలం2025 సీజన్‌కు సంబంధించి ముందస్తు పంట పెట్టుబడి సాయం కింద రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో జమ చేసిన సందర్భంగా మంగళవారం రైతు సంబరాలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా రైతు వేదికల వద్దకు అన్నదాతలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఉత్సాహంగా ఈ సంబరాలలో పాల్గొన్నారు. రైతు భరోసా నిధులు తొమ్మిది రోజుల వ్యవధిలోనే పూర్తి స్థాయిలో బ్యాంకు ఖాతాలలో ప్రభుత్వం జమ చేయడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. రైతు వేదిక వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని ఎంతో ఆసక్తితో వీక్షించారు. డిచ్పల్లి మండలం యానంపల్లి రైతు వేదిక నుండి ఆదర్శ రైతులతో కలిసి కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వీరాస్వామి, మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్, మండల వ్యవసాయ అధికారిణి మాధురి, సొసైటీల చైర్మన్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# ఆగస్టు 15 నాటికి "భూ భారతి" దరఖాస్తుల పరిష్కారం

- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు
- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్షించిన సీఎస్
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి





**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

వచ్చే ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామకృష్ణా రావు సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి ఆయన ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ ద్వారా అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ భాగస్వాములయ్యారు. వన మహోత్సవం, ఇందిరమ్మ ఇండ్లు, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. 2లక్షల 30 వేలకు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ (మిగతా 2లో)

## కలెక్టర్ కార్యాలయంలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్.

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



# "రైతు నేస్తం" దశాబ్దాల కల మురిసిన వేళ

- తొమ్మిది రోజుల్లో 9,000 కోట్లు రైతుల ఖాతాల్లో జమ
- వ్యవసాయం దండగ కాదు పండగ
- రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రంలో మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతునేస్తం పై వీడియో కాన్ఫరెన్స్ ఉండడంతో ఇందల్వాయి రైతు వేదికలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో "వ్యవసాయం దండుగ కాదు పండుగ" చేయాలన్న ఆలోచన మేరకు ఇందిరమ్మ రాజ్యంలో సోనియమ్మ నాయకత్వంలో నేడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాలతో రైతునేస్తం పథకాన్ని రైతుల ఖాతాలలో రికార్డు (మిగతా 2లో)


సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ.. తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పొంది ప్రజాదరణ పొందుతున్న నేటి దినపత్రిక సూర్యకు

19వ వార్షికోత్సవ

శుభాకాంక్షలు

సూర్య

మండల విద్యా వనరుల కార్యాలయం
బిక్కనూర్

# ఎల్లారెడ్డి డివిజన్‌లో నూతన బస్ డిపో నిర్మాణం కొరకు ముఖ్యమంత్రితో చర్చిస్తాం..!

**సూర్యఎల్లారెడ్డి**

గత పాలకుల పాలనలో ఎల్లారెడ్డి బస్టాండ్ ఎంతో అద్వానంగా మారిందని ఎల్లారెడ్డి బస్టాండ్ ను పట్టించుకున్న పాపాన పాలకులు పోలేదని ఇరుకు రోడ్డు గుంతలతో కలిగి ఉన్న బస్టాండు ను పునర్నిర్మానం కొరకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ఎంతో కృషి చేశారని నూతన బస్టాండ్ ప్రారంభోత్సవ కార్య క్రమానికి విచ్చేసిన రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సాయంత్రం అన్నారు. బస్టాండు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్,కు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్, జూకల్ ఎమ్మెల్యే రమాకాంత్ రావు, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘ్వన్, తో పాటు రాజకీయ నాయకులు , పూల బోకేతో ఘన స్వాగతం పలికారు, అనంతరం బస్టాండ్ ను ప్రారంభించిన అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మదన్మోహన్, జూకల్ ఎమ్మెల్యే రమాకాంత్ రావు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రలు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం పాల్గొన్నారు, అనంతరం రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి పట్టణంలో ఎమ్మెల్యే మదన్మోహన్, ఎప్పుడు సచివాలయంలో సంబంధిత శాఖ అధికారులతో సమస్యలపై ఎప్పుడు మాట్లాడుతూ తెలియపరుస్తుంటారని



ఎల్లారెడ్డి నియోజకవర్గ వెనుకబడిన ప్రాంతం ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి సంబంధిత శాఖ మంత్రులు కృషి చేయాలని పలుమార్లు మంత్రులతో ఎప్పుడు చర్చిస్తారని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తున్న నేపథ్యంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలవుతున్నాయని ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మంత్రి కొనియాడారు. మహిళలకు ఉచిత బస్సు సన్న బియ్యం ఫీజు రియంబర్స్మెంట్ రైతు బంధు మరియు భూ సమస్యలను భూభారతి ద్వారా పరిష్కారం జరుగుతున్నాయని ప్రజలకు ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వం తరపున సంక్షేమ ఫలాలు ఎన్నో అందుతున్నాయని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే మదన్మోహన్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యమని ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి శరవేగంగా నడుస్తుందని నాలుగు కోట్ల 50 లక్షలు రూపాయలతో నూతన బస్టాండ్ నిర్మాణం జరుపుకున్నామని త్వరలోనే వంద పడకల ఆసుపత్రి అందుబాటులోకి రానుందని నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ కూడా మంజూర అయిందని ఎమ్మెల్యే మదన్మోహన్ కొనియాడారు. అలాగే ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో బస్ డిపో ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యే మదన్మోహన్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను సభా వేదికగా కోరారు. ఈ కార్యక్రమంలో, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ శర్మ, కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఎల్లారెడ్డి ఆర్డీవో వీణ, ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసరావు, ఆర్టీసీ అధికారులు, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా, పట్టణ అధ్యక్షుడు పాతకుల వినోద్ గౌడ్, ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, సత్యనారాయణ, ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, మాజీ జడ్పీటీసీలు చిన్న బాలి సామేల్, ఉషా గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి అధ్యక్షుడు చింతల శంకర్ నేత నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నాటికి "భూ భారతి" దరఖాస్తుల పరిష్కారం

**(మొదటి పేజీ తరువాయి)**

అయ్యాయని సీ.ఎస్ అన్నారు. భారీ వర్షాలు కురియక ముందే ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ, సీనరేజీ ఛార్జీలను కూడా ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంతవరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. కాగా, పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 కింద రాష్ట్రానికి లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. ప్రతి జిల్లా పక్కా ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రొక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నామని సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. ఇప్పటికే జిల్లాకు 19,490 ఇండ్లు కేటాయించగా, 15,834 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ ప్రొసీడింగ్స్ అందించామని, 7181 ఇళ్ల నిర్మాణాల గ్రౌండింగ్ జరిగిందని, ప్రస్తుతం వివిధ దశలలో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. క్షేత్రస్థాయిలో విస్తృతంగా ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తూ, లబ్ధిదారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అలాగే, జిల్లాలో 7075 డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని సీఎస్ దృష్టికి తెచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నశా ముక్త్ భారత్ అభియాన్ వారం రోజుల కార్యక్రమాలలో భాగంగా మంగళవారం రోజున జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఆశీష్ సన్వాన్ మొక్కలను నాటా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగవాన్ హాజరు అయి మొక్కలు నాటాడము జరిగినది.మరియు అదనపు కలెక్టర్ వి.విక్టర్ మరియు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చంధర్ నాయక్ కూడా కలెక్టరేట్ ఆవరణ లో మొక్కలు నాటటం జరిగినది.అధె విధంగా ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కామరెడ్డి ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో విధ్యార్థులకు వ్యాస రచన,మరియు ఉపాన్యాస పోటీలు నిర్వహించడం జరిగింధీ. ఈ కార్యక్రమములో భాగము గా జిల్లా సంక్షేమ ఆధికారి మాట్లాడుతూ విధ్యార్ధుల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు మత్తు పదార్ధాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించడమే లక్ష్యం గా జిల్లా సంక్షేమ శాఖ పనిచేస్తుంది అన్నారు. అనంతరంకళాశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగినధి.



తరువాత కళాశాల విధ్యార్థిని విధ్యార్థులతో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమఅధికారి ఏ ప్రమీల ,సూపరింటెండెంట్, మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంధి తదితరులుపాల్గొన్నారు.

# "రైతు నేస్తం"దశాబ్దాల కల మురిసిన వేళ

**(మొదటి పేజీ తరువాయి)**

స్థాయిలో 9 రోజుల్లో పెట్టుబడి సాయంగా దాదాపు 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద నిధులు విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. అబివృద్ధి అంటేనే ఇందిరమ్మ రాజ్యమన్నారు. రానున్న రోజులలో రైతులకు అన్ని విధాల కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో పదేళ్లు పాలించినప ఏటికీ రైతుల పట్ల చిన్నచూపు చూసిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికలలో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానకే దక్కిందన్నారు.ప్రపంచం సైతం నేడు తెలంగాణ వైపు చూసేలా అబివృద్ధి జరుగుతుందన్నారు. నేడు ఈ శు భ సందర్భాన్ని పురస్కరించుకుని నేడు రాష్ట్ర ప్రభుత్వం పండుగ వాతావర ణంలో మండల కేంద్రాల్లో మరియు వివిధ క్లస్టర్లలో ఉన్న రైతువేదికల ద్వారా "రైతు నేస్తం" కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.రైతు భరోసా విడుదలకు తొలిరోజున ఏవిధంగా రైతు వేదికల ద్వారా లక్షలాది రైతుల సమక్షంలో కార్యక్రమాలు జరిపినట్టుగానే చివరి చెల్లింపు జరగడంతో రైతులలో ఆనందం వ్యక్తం అవుతుంద న్నారు.తెలంగాణ లో ప్రతి మహిళలను కోటేశ్వర్లు గా చేయడమే ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు ఇచ్చి , సోలార్ ప్లాంట్ వ్యాపారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్ ,ఐడిసీఎమ్ఎస్ ఛైర్మన్ తారచచంద్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ , అమృతపూర్ గంగాధర్, గౌడ్,పీఎసిఎస్ ఛైర్మన్ చింతలపల్లి గోపీ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాసుబాబు, శ్యామ్ సన్, గ్రామశాఖఅధ్యక్షులు ఈర్ల సహెంధర్,నాయకులు మాజీ వైస్ ఎంపిపి ముత్తన్న,కడారి, వీరయ్య,కేపీ గంగారం,ఎంపిడిఓ అనంతరావు, తహశీల్దార్,వెంకట్రావు, ఏవో శ్రీకాంత్,ఏఇవో ప్రకాష్ గౌడ్, పంచాయితీ కార్యదర్శి భరత్,అన్నిగ్రామాల తాజా మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బోధన్ మునిసిపల్ కమిషనర్ బదిలీ

**సూర్య బోధన్**

బోధన్ పట్టణ పురపాలక కమిషనర్ వెంకట నారాయణ రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కొత్త మునిసిపల్ కమిషనర్‌గా టి. వేణుగోపాల్ తెలంగాణ సెక్రెటరీ ఏఎస్ఓగా పనిచేశారు. ఇప్పుడు బోధన్ కొత్త మునిసిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. కాగా రాష్ట్రవాప్తంగా 112 మంది మున్సిపల్ కమిషనర్లకు ట్రాన్స్‌ఫర్లు జరిగాయి.

# భీమా చెక్కును అందించిన పోచారం

**సూర్య -బాన్సువాడరూరల్**

బాన్సువాడపట్టణంలోని తననివాసంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి శ్రీరామ్ లైఫ్ ఇన్సురెన్స్ భీమా చెక్కును మంగళవారం నామిని




నిర్మలకు అందజేశారు. మహమ్మద్ నగర్ మండలం తుంకిపల్లి గ్రామానికి చెందిన రైతు సాయిలు పాలసీ తీసుకున్న రెండు నెలలకే ప్రమాదవశాత్తు మరణించడంతో ఆయన నామిని నిర్మలకు భీమా చెక్కును అందజేశారు. ఈసందర్భంగ డిజిఎం నరేష్ మాట్లాడుతూ రైతు సాయిలు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో 65,410/- రుపాయల పాలసీ తీసుకున్న రెండు నెలలో ప్రమాదవశాత్తు మరణించడంతో ఆయన నామిని నిర్మలకు కంపెనీ ద్వారా వచ్చిన ఇన్సూరెన్స్ 36,16,791/- రూపాయల్లో మొదటి విడత 20,05,791/- రూపాయలు ఇవ్వడం జరిగిందని, మిగతా నెలకు 9,000/- రూపాయలు చొప్పున 14 సంవత్సరాల 11 నెలలపాటు పెన్షన్ రూపంలో ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎం శ్రీనివాస్, బ్రాంచ్ మేనేజర్ నవీన్ కుమార్, అన్నం హనుమాండ్లు, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్,పెన్నుల పంపిణి

**సూర్య కమ్మర్ పల్లి**

కమ్మర్ పల్లి మండలంలోని ఉప్లూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు పోతు రాజేశ్వర్ జ్ఞాపకార్థం



వారి కుమారులు అంబరీష్, నోట్ బుక్స్, పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు సామాగ్రిని ఉచితంగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిధర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల రాజన్న, ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, సుమలత, శిరీషలు పాల్గొన్నారు.

# యాదవ కులస్తులను అణిచివేస్తున్న కాంగ్రెస్ పార్టీ

**- ఈనెల 30న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా - రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు రాజారామ్ యాదవ్**

**సూర్య ఇందూర్**

గతంలో ఎన్నడు లేని విధంగా కాంగ్రెస్ పార్టీ యాదవ కులస్తులను అణిచివేస్తుందని రాజారాం యాదవ్ ఘాటుగా విమర్శించారు. యాదవులపై కాంగ్రెస్ ప్రభుత్వం వివక్షత చూపుతుందని రాష్ట్ర యాదవ సంఘం బిసి జనసభ అధ్యక్షుడు రాజారామ్ యాదవ్ విమర్శించారు. మంగళ వారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో యాదవ సంఘం ప్రతినిధులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదవులను, మున్నూరు కాపులను ఇతర కులాలను అణిచివేస్తుందని అన్నారు. బీసీలను అణగదొక్కడమే సామాజిక న్యాయమా అంటూ ఆయన ప్రశ్నించారు. మంత్రివర్గంలో, కార్పొరేషన్ , పార్టీ పదవులలో యాదవులకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్




ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పడానికి హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద ఈనెల 30న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా మహాధర్నా చేపడుతున్నట్లు ప్రచారం యాదవ్ వెల్లడించారు. యాదవ కులస్తుల ఐక్యమత్యాన్ని చాటే విధంగా చేపడుతున్న ధర్నాకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి యాదవ సోదరులు తరలివచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు. అత్యధిక జనాభా ఉన్న యాదవులను రేవంత్ రెడ్డి కించపరుస్తూ మంత్రివర్గంలో స్థానం కల్పించకపోవడం, కనీసం ఎమ్మెల్సీ, నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించకపోవడం యాదవులను అవమానించడమేనన్నారు. యాదవ లోకాన్ని అవమానపరిచే విధంగా వివరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్పాలని రాజారామ్ యాదవ్ పిలుపునిచ్చారు. అనంతరం 30న హైదరాబాద్లో జరిగే మహాధర్నా కు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. బీసీలకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆపేది లేదని హెచ్చరించారు కార్యక్రమంలో యాదవ్ సంఘం జిల్లా అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, జిల్లా కన్వీనర్ బాపూరావు యాదవ్, యాదవ సంఘం ప్రతినిధులు రాజన్న యాదవ్, జనార్ధన్ యాదవ్, లింగన్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## తిప్పాపూర్ లో రైతు భరోసా సంబురాలు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ రైతు వేదిక వద్ద మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలను రైతులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులకు పెట్టుబడి సహాయం కింద 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, ఈ సందర్భంగా రైతుల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రైతులు పాల్గొన్నారు

## చిన్నారులకు క్రమం తప్పకుండా వ్యాక్సియేషన్ వేయించాలి

**సూర్య- బిక్కనూర్**



పుట్టిన బిడ్డ దగ్గర నుండి చిన్నారులకు ఇచ్చే టీకాలను సమయం ప్రకారం ఇప్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, వ్యాక్సియేషన్ రాష్ట్ర ప్రోగ్రాం అధికారి డాక్టర్ అఖిల్ సూచించారు. మంగళవారం ఆయన ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి చిన్నారులకు ఇచ్చే టీకాల రిజిస్టర్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సమయానికి టీకాలు వేయించని పిల్లలను గుర్తించి వేయించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అలాగే ఆస్పత్రిలో ఉన్న టీకాల తేదీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి హేమీమా, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, జిల్లా అధికారులు శ్రీనివాస్, నగేష్, డిఇఓ సిద్ధార్థ, ఫార్మసిస్ట్ స్వామి ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలోని స్థానిక సింగిల్ విండో సొసైటీ కార్యాలయంలో మంగళవారం మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయిందని, సొసైటీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్ చెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు, రైతులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్లు అవసరం ఉన్న వారిని బుధవారం ప్రత్యేక వాహనంలో ఉచితంగా మెడిసిటీ ఆసుపత్రికి తీసుకెళ్లి ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని మెడిసిటీ వైద్యులు తెలిపారు. అనంతరం ఉచితంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసిన వైద్యులను సొసైటీ చైర్మన్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో మోహన్ గౌడ్, సొసైటీ డైరెక్టర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు

## రైతు సంక్షేమ అభివృద్ధి కోసమే రైతు భరోసా

**- రైతు వేదికలో పాల్గొన్న నాయకులు**

**సూర్య రెంజల్**



రాష్ట్రంలోని రైతుల సంక్షేమ అభివృద్ధి కోసమే రైతు భరోసాను కాంగ్రెస్ ప్రభుత్వం అందిచడం హర్షనీయమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ అన్నారు. మండలంలోని సాటాపూర్ చౌరస్తాలో మంగళవారం రైతు భరోసా అందించిన సందర్భంగా ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు చేపట్టి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల సంక్షేమ ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా రైతు భరోసా ను 9 రోజుల్లో 9000 కోట్ల రూపాయల నగదును రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ హయంలో నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని, ఎన్నికల సమయం ఇచ్చిన హామీలను కాకుండా ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు కావలసిన సౌకర్యాలను, పథకాలను అందిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు ధనుంజయ్ మాజీ సర్పంచ్ లు జావిదోద్దీన్, గయాసుద్దీన్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్ ఎల్ రాజు, కాంగ్రెస్ నాయకులు గంగా కృష్ణ, లచ్చువార్ నితిన్, నరసయ్య, రవి, సాయిలు, పురా?న్, వినోద్, రమేష్, సాయిలు, శ్రీనివాస్, లక్ష్మణ్, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నేతల చిత్రపటాలకు పాలాభిషేకం

**సూర్య- బాన్సువాడరూరల్.**




రైతుభరోసాపథకంకింద రైతుల ఖాతాలో భరోసా సాయం జమ కావడంతో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. బాన్సువాడ అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ఆధ్వర్యంలో, నాయకులు, రైతులతో కలిసి నేతల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాసుల బాలరాజ్ మాట్లాడుతూ రైతు భరోసా సాయం అందడం ద్వారా రైతులకు భరోసా లభించింది అన్నారు. వారి ఇళ్లల్లో ఆనందం వెల్లి విరిసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినమాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు, ఎకరానికి 12,000 అందిస్తూ, రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమములో మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఖలేఖ్,అంజిరెడ్డి, హన్మాండ్లు,నర్సన్న, అజీమ్, నార్ల సురేష్, ఎజాస్,బాబా, హకీమ్ , మొయిన్, పిట్ల శ్రీధర్,అమర్, వాహబ్,రాయిస్,రాజేష్, శ్రీనివాస్, డైరెక్టర్ సాయిలు,రఫీ , పోత్ రెడ్డి, మోహన్ నాయక్,దాసరిశ్రీను,నారాయణ ,తదితరులు పాల్గొన్నారు

## భూ భారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన సమస్యలను పరిష్కరించాలి

**- సబ్ కలెక్టర్ వికాస్ మహతో**

**సూర్య రెంజల్**



భూ భారతి మరియు రెవెన్యూ సద స్సులో వచ్చిన సమస్యలను త్వరగా పరిష్కారం చేయాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సూచించారు. రెంజల్ మండలంలోని తహ సిల్దార్ కార్యాలయంలో మంగళ వారం రికార్డులను, కంప్యూటర్ ఆన్లైన్ నమోదు ప్రక్రియను ఆయన పరిశీ లించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... భూ భారతి మరియు రెవెన్యూ సదస్సులో వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకై సిద్ధంగా ఉండాలన్నారు. రైతులు గతంలో దరఖాస్తు చేసుకున్న సాదా బైనామా, మిస్సింగ్, కోర్టు కేసులు, గ్రామకంఠం, ఆబాది వంటి సమస్యలను కూడా పరిష్కారం చేసే లా చూడాలన్నారు. ఆయన వెంట తాహసిల్దార్ శ్రవణ్ కుమార్, ఆర్ ఐ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ మన్సూర్, జూనియర్ అసిస్టెంట్ గౌతమ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-ఎంపీడీవో లింగంపేట్**

**సూర్య,లింగంపేట్**



ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో నరేష్ లింగం పేట్ గ్రామస్తులకు సూచించారు. ఆయన మంగళవారం లింగంపేట్ మండల కేంద్రంలో కలెక్టర్ ఆదేశాల మేరకు సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కాచి వడబోసిన వేడినీటినే త్రాగుతూ పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామంలోని పిచ్చి మొక్కలు, మురికి కాలువలను దెగ్గరుండి శుభ్రం చేయించారు. చెత్తను రోడ్ల మీద పడి వేయకుండా గ్రామ పంచాయతీ ట్రాక్టర్ లో వేసి సహకరించాలన్నారు. ఎంపీ ఓ మలహరి మాట్లాడుతూ డ్రై డే లో భాగంగా 41 గ్రామపంచాయతీలో సానిటేషన్ పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచా యతీ ఈవో శ్రావణ్ కుమార్,పంచాయతీ సిబ్బంది,జిపి కార్మికులు పాల్గొన్నారు.

## కుల సంఘాల భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి, తిప్పాపూర్, మోటాట్ పల్లి, మల్లుపల్లి, బాగిర్తిపల్లి, ఇసన్నపల్లి, పెద్ద మల్లారెడ్డి, కంచర్ల గ్రామాలలో వివిధ కుల సంఘాలకు సంబం ధించిన భవనాలను, కళ్యాణ మండపాలను మంగళవారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కుల సంఘాలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నట్లు ఆయన వివరించారు. అ లాగే మండలంలోని ఇసన్నపల్లిలో ఏర్పాటుచేసిన శివాజీ విగ్రహాన్ని ఆవి ష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యుడు రెడ్డిగారి రమేష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పరి రమేష్, ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వీధి దీపాలు ఏర్పాటు చేయాలని వినతి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక కుమార్ గల్లి ప్రాంతంలో గత కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలు గుగాక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే వీధిదీపాల తో పాటు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరుతూ కాలనీవాసులు మంగళవారం గ్రామపంచాయతీ కార్యానిర్వాణాధికారి మహేష్ గౌడ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గంగల రవీందర్, సత్యనారాయణ, నారాయణ, రాజు, లింగం, యాదగిరి కాలనీవాసులు ఉన్నారు

# పోచారం సూచనలు... కాసుల పర్యవేక్షణ..

- యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజ్ పనులు

**సూర్య- బాన్సువాడ**

బాన్సువాడలో క్లీన్ అండ్ గ్రీన్ పనులు శరవేగంతో సాగుతున్నాయి..యుద్ధప్రాతిపదికన అధికారులు,నాయకులు పనులు జరిపిస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచనలు, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు పర్యవేక్షణలో డ్రైనేజీ వ్యవస్థలో చెత్తను తొలగించే పనులు జరుగుతున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే,బాన్సువాడ పట్టణంలోని స్టేట్ బ్యాంకు వద్ద, తాడ్కోల్ రోడ్డు మహేశ్వరి థియేటర్ సమీపంలో డ్రైనేజ్ వాటర్ రోడ్లపైకి వచ్చి చెరువులని తలపించేవి. ద్విచక్రవాదారులు, పాదచారులు వర్షాకాలంలోఈరోడ్లపై నడవాలంటే పలు ఇబ్బందులు ఎదుర్కునేవారు. డ్రైనేజీల్లో పెద్ద ఎత్తున చెత్త పేరుకుపోవడంతో నీటి సరఫరా ఆగిపోయి,మురికి నీరు రోడ్ల పై కివచ్చేవి. ప్రజల ఇబ్బందులను గమనించిన పోచారం శ్రీనివాస్రెడ్డి, కాసులబాలరాజులు డ్రైనేజీల్లోని పూడికపోయిన చెత్తను తొలగించే పనులను



పూర్తిచేయడానికి కంకణం కట్టుకున్నారు. కాసుల బాలరాజు పర్యవేక్షణలో స్థానిక నాయకులు డ్రైనేజీలను పరిశీలించి, మురికి నీరురోడ్లపై ఎక్కడెక్కడ వస్తుందో అంచనా వేసి, పనులు జరిపిస్తూ చెత్తను తొలగిస్తున్నారు. పట్టణంలోని స్టేట్ బ్యాంకు వద్ద డ్రైనేజ్ లోని చెత్తను తొలగించడానికి సుమారు పది రోజులుగా పైగా సమయం పట్టింది. టన్నుల కొద్ది చెత్తను తొలగించారు. డ్రైనేజీలు పూర్తిగా శుభ్రం కావడంతో మురికి నీరుసజావుగా వెళ్లడానికి మార్గం సుగమన మైంది. ప్రధాన రహదారిలోని డ్రైనేజీలతో పాటు పట్టణంలోని పలు వార్డుల్లోని డ్రైనేజీలను పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తున్నారు. మంగళవారం.ఒకటోవార్డులో బాలరాజ్ స్థానిక నేతలతో కలిసి డ్రైనేజీ వ్యవస్థనుపరిశీలించారు. కాలనీలో ప్రజలకు పలు సూచనలు చేశారు. డ్రైనేజీల్లో చెత్త చెదారం వేయవద్దని, మున్సిపాలిటీ వాహనాల్లోనే చెత్తను వెయ్యాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డ్రైనేజీల్లో చెత్త పేరుకుపోతే వర్షాకాలంలో నీరు నిలిచిపోతుందని, ఈగలు,దోమలు వ్యాపించి రోగాలను బారిన పడతామన్నారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మున్సిపల్ వాహనాల్లోనే చెత్తను వెయ్యాలన్నారు. డ్రైనేజ్ వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడానికి ఆదేశాలు జారీచేసిన పోచారం, పర్యవేక్షణ గావించిన కాసుల బాలరాజు, స్థానిక నాయకులు జంగంగంగాధర్, అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, నార్ల సురేస్,పిట్లశ్రీధర్, ఎజాజ్, షేక్ అజీమ్,హకీమ్ తదితర నాయకులను ప్రజలు అభినందిస్తున్నారు.

## ప్రజా ప్రభుత్వంలో మహిళకే పెద్దపీట

- మహిళలను కోటీశ్వర్లు గా చేయడమే ప్రభుత్వ ధ్యేయం -కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో మంగళవారం రోజున కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. తెలంగాణలో ఉన్న ప్రతి మహిళా కోటీశ్వరులుగా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షిస్తున్నారని అన్నారు. 70 లక్షల మంది డ్రాక్వా గ్రూపులలో ఉన్నారని , వారికి రుణాలు ఇచ్చి, సోలార్ వంటి ప్లాంట్లను వ్యాపారం చేయడానికి ప్రోత్సహిస్తున్నమని అన్నారు. మహిళ లు



బస్సులు కొనుక్కొని ఆర్టీసీలో అద్దెకు ఇవ్వాలని రుణాలు ఇస్తున్నామని అన్నారు. ఇందిరా శక్తి క్యాంటీన్ల ద్వారా మహిళలకు ఉపాధి కల్పిస్తున్నామని అన్నారు. మొత్తం 281 చెక్కులు మండల వారీగా సిరికొండ మండలం 44 చెక్కులు,ధర్పల్లి మండలం 73 చెక్కులు, డిచ్పల్లి మండలం 31 చెక్కులు,మోపాల మండలం 40 చెక్కులు, నిజామాబాద్ రూరల్ మండలం 49 చెక్కులు 2 కోట్ల 80 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొలసాని శ్రీనివాస్, యువజన నాయకులు ఉమ్మాజీ నరేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాలాజీ,సాయి రెడ్డి, అమృతపూర్ గంగాధర్,నవీన్ గౌడ్,పి ఎ సి ఎస్ చైర్మన్లు గోవర్ధన్, శ్రీనివాస్, శ్రీధర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాసుబాబు, శాంసన్, రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణలో వ్యవసాయం దండుగ కాదు..వ్యవసాయం పండుక..

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రం లో పండుగ చేయాలన్న ఆలోచన మేర కు రికార్డు సమయం 9 రోజుల్లో పెట్టుబడి సాయంగా దాదాపు 9 వేల కోట్ల రూపాయలు రైతు భరో సా కింద నిధులు విడుదల చేసిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం పండుగ వాతావరణంలో మండల కేంద్రాల్లో మరియు వివిధ క్లస్టర్లలో ఉన్న రైతువేదికల ద్వారా "రైతు నేస్తం" కార్యక్ర మం నిర్వహించనుంది.రైతు భరోసా విడుదలకు తొలిరోజున ఏవిధంగా రైతు వేదికల ద్వారా లక్షలాది రైతుల సమక్షంలో కార్యక్రమం జరిపినట్టు గానే చివరి చెల్లింపు సందర్భం రోజున కూడా రాష్ట్ర సచివాలయం ఎదురు గా రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహిం చాలని రాష్ట్ర మంత్రిమండలి తీర్మానించింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ కామారెడ్డి ఆదేశానుసారం ముఖ్యమంత్రి ప్రసంగాన్ని నేడు రాజం పేట్, తలమడ్ల, కొండాపూర్ రైతు వేదికలో ఉన్న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నాము. రాజంపేటలో ఎంపీడీఓ. రఘురాం, అఖిల సవిత.మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి, డైరెక్టర్ రాములు,. డైరెక్టర్ దిలీప్, రాజు,రైతులు యాదగిరి, యాదవ రెడ్డి, ఆనంద్ రావు, బాలయ్య, కృష్ణారెడ్డి కొండాపూర్ లో శృతి.రజిత బాలకిషన్ పాల్గొన్నారు.

### జిల్లా సరిహద్దు పోచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఘన స్వాగతం

**సూర్య ,నాగిరెడ్డిపేట్**



కామారెడ్డి జిల్లా సరిహద్దు గ్రామం అయిన నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం గ్రామ ంలో మంగళవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు మండల కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో 4 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన బస్టాండ్ ప్రారంభోత్సవానికి మంత్రి పొన్నం ప్రభాకర్ వెళుతుండగా పోచారం గ్రామం వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు మండల కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్చం ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు రాంచంద్రారెడ్డి, విఠల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

### కామారెడ్డి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాది గోవిందరావు జన్మదిన వేడుకలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




ప్రముఖ సీనియర్ న్యాయవాది. పీ గోవింద్ రావు జన్మదిన వేడుకలు కామారెడ్డి బార్ అసో సియేషన్ లో ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. తమ వద్దకు వచ్చే క్లైంట్లకు న్యాయ ం చేయాలని కోనియాడారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపు కోవాలని న్యాయవాదులు ఆశాభవం వ్యక్తం చేశారు.

### ఘనంగా రైతు భరోసా విజయోత్సవాలు

**సూర్య మాక్లూర్**



మాక్లూర్,గొట్టుముక్కల,అమ్రాద్ గ్రామ రైతు వేదికలలో రైతు భరోసా విజయోత్సవలు మంగ ళవారం ఘనంగా నిర్వహించా రు.వానకాలం పంటకు రైతు భరోసా నిధులు జమ మంగళ వారంతో ముగియడంతో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో నేరుగా మాట్లాడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయ కులు సీఎం రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి వినయ్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రైతులకు మిఠాయిలు పంచి ఒకరికొకరు తినిపించుకున్నారు.ఈ కార్యక్రమంలో విండో ఛైర్మెన్ భూరోళ్ల అశోక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు, మండల ప్రత్యేక అధికారి ముత్తెన్న,మండల వ్యవసాయ అధికారిని పద్మ, ఎంపీఓ శ్రీనివాస్,ఏఈవోలు,రైతులు,పాల్గొన్నారు.

### మంత్రి పొన్నం ప్రభాకర్ కు స్వాగతం పలికిన నాయకులు

**సూర్య నిజాంసాగర్**



తెలంగాణ రాష్ట్ర రవా ణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు బుగ్గ గుడిసె వద్ద పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్ నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ లతో పాటు మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం సాయంత్రం స్వాగతం పలికారు. ఎల్లారెడ్డి నుండి నిజాంసాగర్ ప్రాజెక్టు మీదుగా మంత్రి హైదరాబాదు వైపు బయలుదేరి వెళ్లారు. ఆయనతోపాటు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఉమ్మడి నిజాంసాగర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు. మంత్రి కాన్వాయ్ వెంట నిజాంసాగర్ ఎస్సై శివ కుమార్ తోపాటు పిట్లం ఎస్సై రాజు సిబ్బందితో కలిసి బందోబస్తును పర్యవేక్షించారు

### ఉపన్యాసపోటీల్లో మెరిస వాసవి విద్యార్థి

**సూర్య -బాన్సువాడరూరల్,**



బాన్సువాడ పట్టణం లోని వాసవి హైస్కూల్ విద్యా ర్థి నిఖిల్ గౌడ్ డివిజన్ ఉపన్యాస పోటీల్లో మొదటి బహుమతి సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపి కైన్నారు. పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సందర్భ ంగా వాసవి హైస్కూల్ సెక్రెటరీ మోటమర్రి నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమైన మైలురాయిని విద్యార్థులు చేరుకోవడం అభినంద నీయమన్నారు. వారుపోటీలలో పాల్గొనడం ద్వారా వారు వక్తృ త్వ నైపుణ్యాలను మెరుగుపరు చుకోవడానికి, తమ ఆలోచనలను స్పష్టంగా వ్యక్తం చేయడానికి, ఆత్మవిశ్వా సాన్ని పెంచుకోవడానికి అవకాశం లభిస్తుందన్నారు.

### రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ ఆధ్వర్యంలో వినతి పత్రం

**సూర్య ఎల్లారెడ్డి**



పట్టణ నూతన ప్రయాణ ప్రాంగణ ప్రారంభోత్సవానికి విచ్చేసిన బీసీ సంక్షేమ శాఖ ,రవాణ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ నేత ఆధ్వర్యంలో మంత్రి కి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయం లో ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా శాఖ తరపున మంత్రి కి వినతి పత్రం సమర్పించారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నీలకంటి సంతోష్, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రావణ్ గౌడ్, జుక్కల్ నియోజకవర్గ ఇంచార్జ్ లక్ష్మణ్ యాదవ్, పిట్లం మండల యూత్ ఇన్చార్జ్ సాయి కిరణ్ యాదవ్, నాగిరెడ్డిపేట మండల ఇంచార్జ్ గుండ్ల నారాయణ, పిట్లం మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ అఫ్రోజ్ పాల్గొన్నారు

# అమ్మ పేరుమీద ప్రతి ఒక్కరు మొక్కనాటాలి

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



అమ్మ పేరుమీద ప్రతి ఒక్కరు మొక్కనాటాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు..భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్యామప్రకాష్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భ ంగా దుబ్బ చౌరస్తాలో నిర్వహించిన మొక్కల పంపిణి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు జనసంఘ్ వ్యవస్థాపక స్థాపకులైన ముఖర్జీ దేశ సమగ్రత, ఐక్యత కోసం హిందువు లలో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించడం ద్వారా జాతీయ పునరనిర్మాణం జరుగుతుందనే లక్ష్యంతో BJS స్థాపించడం జరిగిందన్నారు.జాతి ఐక్యతను ముప్పుగా భావించే ఆర్టికల్ 370ని ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకంచారని అన్నారు.ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహి ఛాలెంగే (ఒకే దేశానికి రెండు రాజ్యాంగలు, ఇద్దరు ప్రధానులు మరియు రెండు జాతీయ చిహ్నాలు ఉండకూడదు )అన్నారు నరేంద్రమోదీ ముఖర్జీ ఆశయాలకు, ఆకాంక్షాలకు అనుగుణం గా 370 ఆర్టికల్ రద్దుచేసి కాశ్మీర్ ను సుందరిక రణ చేయడాన్ని మనం చూస్తున్నాం అన్నారు. ముఖర్జీ పార్టీ కోసం అహర్నిశలు శ్రామిస్తూ తన జీవితాన్నే అంకితం చేసి అతని మరణం కూడా నిర్భంధం లోనే ఒక మిస్ట్రీగా మిగిలిపోయిం దన్నారు.ఆ మహనీయుని త్యాగాని కి గుర్తుగా బలిదాన్ దివస్ జరుపుకుంటున్నాం అని తెలియ జేసారు.బలిదాన్ దివస్ కార్యక్ర మంలో భాగంగా పెరుగుతున్న కాలుష్యన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు అమ్మపేరుమీద ఒక్క మొక్కను నాటలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళలకు ఎమ్మెల్యే మొక్కలు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురా లు పంచ రెడ్డి ప్రవళిక ,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి , దుబ్బ మండల అధ్యక్షులు గడ్డం రాజు, ఇంటలెక్చువల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ కొండా ఆశన్న , తాజా మాజీ కార్పొరేటర్ మాస్టర్ శంకర్ , మహిళా మోర్చా మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

## రైతుల అవసరాలకు సరిపడా అందుబాటులో ఎరువులు, విత్తనాలు

**- కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి - ఎరువులు, విత్తన పంపిణీ కేంద్రం ఆకస్మిక తనిఖీ**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జిల్లాలో పంటల సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనా లు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. డిచ్పల్లి మండల కేంద్రంలోని ఎరువులు, విత్తన విక్రయ కేంద్రమైన గ్రోమోర్ సెంటర్ ను కలెక్టర్ మంగళ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, ఇన్వాయిస్ బుక్, బిల్ బుక్ లను, విత్తన బస్తాల పై లాట్ నంబర్, ఎం.ఆర్.పీ ధర, బ్యాచ్ నెంబ ర్, గడువు తేదీ తదితర వివరాలను పరిశీలిం చారు. ఎరువులు, విత్తన అమ్మకాలకు తగిన అనుమతులు పొందిన పత్రాలను పరిశీలించి, కేంద్రం నిర్వాహకులకు పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజువారీగా ఎంత పరిమాణం లో ఎరువుల విక్రయాలు జరుగుతున్నాయి, ఎన్ని రోజులకు ఒకసారి స్టాక్ వస్తోంది అని కలెక్టర్ ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్ లో, ఈ-పాస్ నమోదు వివరాలలో తేడా ఉండకూడదని అన్నా రు. కాగా, జిల్లాలో జూన్, జూలై నెలలకు సరిప డా ఎరువులు, విత్తనాల నిల్వలు అందుబా టులో ఉన్నాయని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా కొరత నెలకొన కుండా రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఎక్కడై నా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూ చించారు. అన్ని ఎరువులు, విత్తన విక్రయ దుకా ణాలలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిం చాలని అన్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలు, ఎరువుల కారణంగా ఎక్కడ కూడా ఏ ఒక్క రైతు నష్టపోకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని అన్నారు. నకిలీ ఎరువులు, విత్తన విక్రయాలను ఎంతమాత్రం ఉపేక్షించ బోమని, రైతులను నష్టపరిచే చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వీరాస్వామి, తహసీల్దార్ సతీష్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారిణి సుధా మాధురి తదితరులు ఉన్నారు.

---

## గోపాలమిత్రలకు అందని వేతనాలు
## ముఖ్యమంత్రికి గోడు విన్నవించిన ఫలితం శూన్యం

**బోధన్ రూరల్**

గ్రామాల్లో పశువులకు టీకాలు, కృత్రిమ గర్భధా రణ చేయడంలో గోపాలమిత్రల పాత్ర ఎంతో కీలకం. రైతులు, పశువైద్యాధికారులకు వారధిగా వీరు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో క్షేత్రస్థాయిలో కీలకంగా పని చేస్తున్నారు. అయితే వీరికి 9 నెలలుగా వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నారు.నిజామాబాద్ జిల్లాలో 55 కామారెడ్డి జిల్లా లొ 77 మంది గోపాల మిత్రలు సేవలందిస్తున్నారు. పశువైద్యశాలలు, ఉపకేంద్రా లు లేని గ్రామాల్లో వైద్యశాలలకు మూడు కిలోమీ టర్ల దూరంలో ఉన్న గ్రామాల్లోని మూగ జీవాల కు వైద్య సేవలు అందిస్తున్నారు. పశువైద్యాధి కారులకు సహాయంగా రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వీరిని 2000 సంవత్సరంలో ప్రభుత్వం నియమించింది. అప్పట్లో 1500 పశు వులకు ఒకరిని చొప్పున నియమించారు. వీరు పశు గణన, జీవాలకు గాలికుంటు, నట్టల నివారణ టీకాలు వేయటం, ఇతర వ్యాధుల నివార ణకు చికిత్స అంది స్తుంటా రు. వీరి సేవలకు ప్రభుత్వం నెలకు రూ.11,050 పారితోషికాన్ని అందిస్తోంది. 9 నెలలుగా వేతనం రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని గోపాలమిత్రలు వాపోతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



మాకు ఉద్యోగ భద్రత కల్పించాలి. ప్రభుత్వంలో విలీనం చేయాలి. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి. ప్రతినెల వేతనాల అందించాలి

**- గోపాలమిత్ర బూరె దత్తాత్రి, హున్సా గ్రామం**



ప్రభుత్వం చెప్పే అన్ని కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని పశువులకు వైద్యం చేస్తూ రైతులకు చేదోడు వాదోడుగా నిలుస్తున్నాం. అయినా మాకు తొమ్మిది నెలలుగా వేతనాలు రావడం లేదు. దీంతో మా కుటుంబాలను పోషిం చుకోవడం ఇబ్బందిగా మారుతుంది. ఆఫీస్ సబార్డినేట్లు గా నియమించాలని పలుమార్లు మంత్రులకు విన్నవించాం. గతంలో పీసీసీ అధ్యక్షుడు హోదాలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డికి మా విన్నపాన్ని తెలుపగా ప్రభు త్వంలోకి రాగానే తప్పకుండా నెరవేరుస్తానని మాట ఇచ్చి ఇప్పటివరకు చేయడం లేదు. వెంటనే ఆఫీస్ సబార్డినేట్లుగా నియమించాలి. పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి.

**- కృష్ణ గౌడ్ గోపాల మిత్ర జాడి జామలాపూర్**

---

## అవినీతికి అడ్డాగా భీమ్‌గల్ మున్సిపాలిటీ

**- పనులు చెయ్యకుండానే బిల్లులు**
**-అవినీతి,అక్రమాల పై విచారణ జరిపించాలి**
**- కనికరం మధు**

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ మున్సిపాలిటీ అవినీతికి, అక్రమాలకు అడ్డాగా మారిందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కనికరం మధు ఆరోపించారు. భీమ్‌గల్ పట్టణ కేంద్రంలోని ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము మున్సిపాలిటీ పరిధిలో రెండు సంవత్సరాలు (2023-24,2024-2025) వ్యయము,ఖర్చు,చెల్లింపు వివరాలు అందజేయాలని సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు తీసుకున్నామని, అందులో పనులు చేయకుండానే చేసినట్లు రాసుకుని, ఏం.బి లు చేసుకొని,బిల్లులు తీసుకున్నారని ఇందులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఆరోపించారు.నిధులు మంజూరైనా, కొన్ని పనులు పూర్తిగా చేయకపోయినా వాటిని పూర్తయినట్లుగా చూపించి నకిలీ బిల్లులు తయారు చేశారని అన్నారు. ముఖ్యంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పలువురు కౌన్సిలర్లు, కాంట్రాక్టర్లు మరియు ఆడిటర్లు కలిసి ఈ అవినీతికి పాల్పడినట్లు ఆరోపించారు.పన్నుల రూపంలో ప్రజల శ్రమ ఫలితంగా ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను దోచుకుని మున్సిపల్ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని నాశనం చేస్తున్నారని బీజేపీ నాయకులు తీవ్రంగా విమర్శించారు.ఇది కేవలం నిర్లక్ష్యం కాదు, ఇది పక్కా పథకం ప్రకారం జరిగిన ప్రజాధన దోపిడి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విజిలెన్స్ అధికారులతో విచారణకు ఆదేశించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు పట్టణంలో జరుగుతున్న అవినీతి పై గళం విప్పాలని, భవిష్యత్‌లో ఇలాంటి దుస్థితులు తలెత్తకుండా ప్రజా అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.అలాగే కొంత మంది రాజకీయ నాయకులు కాంట్రాక్టర్లు గా మారి పట్టణ నిధులు దుర్వినియోగం చేయడంలో ముఖ్య పాత్ర పోషించినట్లు కనిపిస్తుందని ఆరోపించారు. దీనిపై జిల్లా కలెక్టర్, భీమ్‌గల్ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, సమగ్ర విచారణ జరిపించి అవినీతి చేసిన వారిపై కఠిన చర్య తీసుకోకపోతె పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ యోగేశ్వర నరసయ్య, సంధ్య రాజు,నవీన్, పీరి గంగాధర్, బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### టీ జి వి పి ముఖ్య కార్యకర్తల సమావేశం ను విజయవంతం చేయాలి

**- టీజీవీపీ తెలంగాణ విద్యార్థి పరిషత్**
**- ఫీజుల నియంత్రణపై పాలకులకు చిత్తశుద్ధి లేదు**
**-పుట్టగొడుగుల్లా అనుమతులేని కార్పొరేట్ పాఠశాలలు**
**అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




బుధవారం రోజున టీజీవిపి కామారెడ్డి జిల్లా శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలని ముఖ్య ఉద్దేశం కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీ అరికట్టాలి. ఫీజుల నియంత్రణపై పాలకులకు చిత్తశుద్ధి లేదు. పుట్టగొడుగుల్లా అనుమతులు లేని కార్పొరేట్ పాఠశాలలు. అనుమతి లేని పాఠశాలలను వెంటనే మూసివేయాలి. ఈ అంశాలపై రేపు భవిష్యత్ కార్యక్రమాలు ఎలా చేయాలి అని చర్చించడం జరుగుతుంది.కామారెడ్డి టౌన్ అధ్యక్షుడు విజయ్ మాట్లాడుతూ నిన్న ఏదైతే టీజీవిపి తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా అధ్యక్షుడు అల్లూరి ముదిరాజ్ ను బహిష్కరించినట్టు వచ్చినటువంటి వార్త ఆవాస్తం ఆర్గనేషన్ స్థాపించినప్పటి నుండి తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర మరియు విద్యార్థుల కోసం పోరాడుతున్నటువంటి జిల్లా అధ్యక్షుడు అల్లూరి కి గుర్తుతెలువని వ్యక్తులు వార్త పెట్టడం సరైన పద్ధతి కాదని ఖండిస్తూ రేపు జరగబోయే రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు రేపు కామారెడ్డి జిల్లా కేంద్రంలో వరలక్ష్మి గార్డెన్ లో టీజీవిపి డివిజన్ నాయకులు మండల నాయకులు వచ్చి విజయవంతం చేయాలని టీజీవిపి కామారెడ్డి టౌన్ అధ్యక్షుడు విజయ్, భాస్కర్, సురేష్, అనిల్ కుమార్, మల్లేష్ యాదవ్, ప్రవీణ్, ఎండి రియాజ్, నాయకులు పాల్గొన్నారు.

### వీధి దీపాలు ఏర్పాటు చేయాలని వినతి

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రం లోని స్థానిక కుమార్ గల్లి ప్రాంతంలో గత కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలు గుగాక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే వీధిదీపాల తో పాటు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరుతూ కాలనీవాసులు మంగళ వారం గ్రామపంచాయతీ కార్యానిర్వాణాధికారి మహేష్ గౌడ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గంగల రవీందర్, సత్యనారా యణ, నారాయణ, రాజు, లింగం, యాదగిరి కాలనీవాసులు ఉన్నారు